విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 23, ఏప్రిల్ -2025 4 పేజీలు

సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. టీడీపీ ఎంపీలతో కలిసి కేంద్రమంత్రులను కలసిన సీఎం చంద్రబాబు గారు.. ఈ మేరకు రాష్ట్రానికి వివిధ అంశాలపై ఆయన కేంద్రమంత్రులకు వివరించారు. ఈ పర్యటనలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్‌ను కలిశారు. పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పర్యటనలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

సంపూర్ణ అక్షరాస్యత దిశగా కోవూరు : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:సంపూర్ణ అక్షరాస్యత ద్వారానే సామాజిక మార్పు సాధ్యమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు గ్రామంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటి మొబిలైజర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ తో కలిసి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహాయ సహకారాల కారణంగానే సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టామన్నారు. నిరక్షరాస్యులైన వయోజనులు గుర్తించి వారికి విద్యా బోధన చేయడంలో మొబిలైజర్ల పాత్ర కీలకమన్నారు. మొబిలైజర్ల సేవకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం,గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ప్రశంశా పత్రాలు అందచేస్తామన్నారు. అలాగే వయోజన విద్యా కేంద్రాలలో విద్యనభ్యసించిన ప్రతిభావంతులైన వారికి ఉపాధి పనులలో మస్టర్స్ వేయడం లాంటి శారీరిక శ్రమ లేని విధంగా ఉపాధి అవకాశాలుకల్పిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నిరక్షరాస్యత నిర్మూలన కార్య క్రమాన్ని చదువు కున్న ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరిం చాలని పిలుపునిచ్చారు. అక్షరాస్యత అనేది అభివృద్ధికి సూచిక లాంటిదన్నారు. కోవూరు నియోజకవర్గంలో 15 సంవత్సరాలు పై బడ్డ వారిలో దాదాపు 22 వేల మంది నిరక్షరాస్యులు వున్నారన్న విషయం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. 100 రోజుల పాటు నిర్వహించే ఈ వయోజన విద్యా బోధన కార్యక్రమంలో నియోజ కవర్గ వ్యాప్తంగా 200 మంది మొబిలైజర్లతో పాటు 2,500 విద్యా వాలింటీర్లు భాగస్వాములు అవుతున్నారన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు చొరవ రీసుకొని నిరక్షరాస్యులైన వయోజనులకు విద్య యొక్క ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరు చదువుకోవాల్సిన అవసరం వుందన్నారు . చదువుకుంటే సామాజిక విషయాల పై అవగాహన పెరిగి ప్రభత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవచ్చుని సూచించారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నట్టు ప్రతి మహిళ విద్యనభ్యసించేందుకు కొంచెం సమయం కేటాయించిలని కోరారు. సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా తలపెట్టిన వయోజన విద్యా విద్యా కేంద్రాల నిర్వహణకు సంబంధించి ఏ అవసరమొచ్చినా సహాయం చేసేందుకు విపిఆర్ ఫౌండేషన్ సిద్ధంగా వుందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సబ్సిడీ పై రైతులకు పురుగు మందులు పిచికారి చేసే స్ప్రేయర్లు ఇతర వ్యవసాయ పనిముట్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య జిల్లా డిప్యూటి డైరక్టర్ అహమద్ ఆజాద్, పీడీ సువర్ణ కుమారి, డ్వామా పిడి గంగాభవాని, జిల్లా విద్యా శాఖాధికారి బాలాజీ రావు, జెడ్ పై సి ఇ ఓ విద్యారమ,స్థానిక అధికారులు నాయకులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యం :ఎస్‌పి జి.కృష్ణకాంత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:జిల్లాలో అసాంఘీకకార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా, నెల్లూరు టౌన్ పరిధిలోని టిడ్కో హౌసెస్‌లో కార్డన్ సర్చ్ ఆపరేషన్కి నెల్లూరు టౌన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహణ.సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటాన్ని జిల్లా యస్.పి.ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య సూచనల మేరకు, టౌన్ డీస్పీ సింధు ప్రియ ఆద్వర్యంలో 3సీఐలు,4ఎస్ఐలు,సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 90 మందితో ఆపరేషన్. సుమారు100 ఇళ్ళు తనిఖీచేశారు.సరైన పత్రాలు లేని 54 బైకులు, 4 ఆటోలు, 2 కార్లు స్వాధీనం, వేలిముద్రల సేకరణ ద్వారా నలుగురు పాత నేరస్థులు గుర్తింపు,నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ,అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యం.ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు. జిల్లాలోసాంఘీకకార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు. అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తాం. ఈ శోధన ముఖ్య ఉద్దేశ్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు,అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం. భగత్ సింగ్ కాలనీలోని టిడ్కో హౌసెస్ ప్రతి ఇంటిని క్షుణ్ణంగా శోధించిన నెల్లూరు పోలీసులు.చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారంఉంటే వెంటనే పోలీసులకు లేదాడయల్112/100కు తెలియజేయాలని కోరారు.

పౌష్టికాహారం అందించి పిల్లల ఎదుగుదలకు తోడ్పడాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:అంగన్వాడీలలో పిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించి పిల్లల ఎదుగుదలకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు ,సూపర్వైజర్లు లతో అంగన్వాడిలో అమలవుతున్న అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ అంగన్వాడీలకు వచ్చే పిల్లలకు ఎదుగుదల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతినెలా ప్రతి కేంద్రంలోపిల్లల ఎత్తు బరువు సక్రమంగా చూసి రికార్డులలో నమోదు చేయాలన్నారు.ప్రత్యేకంగా బరువు తక్కువగా ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, సూపర్వైజర్లు, సిడిపిఓలు తరచుగా తనిఖీలు చేయాలని, డేటా నమోదు సక్రమంగా జరుగుతుందో లేదో పరిశీలించాలని సూచించారు .పిల్లలకిచ్చిన ప్లేయింగ్ కిట్స్ సక్రమంగా వినియోగపడుతున్నది లేనిది ఆరా తీశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ %ాజ ాు% ఆవాసాల్లోఅవగాహన కల్పించాలన్నారు .18 సంవత్సరాలలోపు వివాహం జరిగి గర్భం దాలిస్తే వచ్చే అవరోధాలను వివరించాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్వాడి వర్కర్లు త్వరగా భర్తీ చేయాలన్నారు. అంగన్వాడీలలో టాయిలెట్స్ ,తాగునీటి వనరులు , వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ డ్వామా, ఆర్డబ్ల్యూయస్ అధికారుల సమన్వయంతో త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు ఈ సమావేశంలో పి డి ఐ సి డి ఎస్ సువర్ణ, ఏపీడీలు, సిడిపిఓలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ఇలలోకి దిగివచ్చిన కలియుగ వైకుంఠం

విశాలాంధ్ర-వరికుంటపాడు : కలియుగ వైకుంఠం తిరుమల ఏడుకొండల స్వామిని భక్తుల చెంతకు చేర్చిన శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ. పామూరు వరికుంటపాడు మండలాల్లో ఎక్కడా లేనివిధంగా సువిశాలమైన ప్రాంగణంలో జాతీయ రహదారికి అనుకొని వరికుంటపాడు మండలం వరికుంటపాడు దగ్గర (వైకుంటపురం) లో నిర్మించిన శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా, ఆపదల నుంచి కాపాడే ఆపదమొక్కులవాడిగా దేదీప్యమానంగా పూజలు అందుకుంటున్నాడు. వరికుంటపాడు మండలమే కాకుండా కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పామూరు నుంచి నిత్యం వందలాదిమంది భక్తులు, ముఖ్యంగా శనివారం భారీగా శ్రీనివాసుని భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, స్వామివారి తీర్థప్రసాదాలు, ఆలయ నిర్వాహకులు అందించే అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. ఎంతోమంది భక్తులు అన్న ప్రసాదానికి విరాళాలు అందిస్తూ స్వామివారి దీవెనలు పొందుతున్నారు. ప్రతి శనివారం స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అనంతరం మధ్యాహ్నం భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం షెడ్లను ఏర్పాటు చేశారు, మినరల్ వాటర్ సౌకర్యం కూడా దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి శనివారం పెరుగుతున్న భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడుతున్నది. భక్తులకు అన్ని సౌకర్యాలు ఉండడం, జాతీయ రహదారి ఆనుకొని ఉండడంతో వాహన సౌకర్యం మెండుగా ఉండడంతో భక్తులు విరివిగా ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకుంటున్నారు. దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ ప్రతిరోజు ప్రతివారం భక్తులను కలిసి ఆలయ ప్రాంగణంలో సౌకర్యాలు ఎలా ఉన్నవి, భక్తులకు ఇంకేం అవసరం ఉంది అని వాకబు చేస్తూ భక్తుల మన్ననలు పొందుతున్నారు. ఈ ప్రాంతంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించి భక్తులకు స్వామి దర్శనం కల్పించిన పెండ్యాల వారిని అభినందించకుండా ఉండలేము. భవిష్యత్తులో ఈ ఆలయం మరో తిరుమలగా అభివృద్ధి చెందుతుందని భక్తులు వ్యాఖ్యానిస్తున్నారు .

నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్‌గా వైఓనందన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ గా వై.ఓ. నందన్ నియమితులైనారు. ఈయన ప్రస్తుతం ఇక్కడే అదనపు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కమిషనర్‌గా ఉన్న సూర్య తేజ బదిలీ కావడంతో ఇంఛార్జ్ బాధ్యతలను అదనపు కమిషనర్ గా ఉన్న నందన్ నిర్వహిస్తున్నారు. తాజాగా వై.ఓ. నందన్ కే పూర్తి స్థాయి కమిషనర్ గా బాధ్యతలు అప్పగిస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ వై.ఓ. నందన్ పూర్తి స్థాయి కమిషనర్ గా కొనసాగనున్నారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : రైతులు తమ పంట భూములలో ఏ ఏ పోషకాలు ఉన్నాయో తెలుసుకునేందుకు ప్రభుత్వం చే ఉచితంగా చేస్తున్న భూసార పరీక్షలను చేయించుకోవాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నారాణి తెలిపారు. మంగళవారం మండలంలోని వల్లూరు పంచాయతీ రావిపాడు గ్రామంలో రైతుల పంట భూములలో భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో వరికి ప్రత్యామ్నాయంగా పెసర, నువ్వులు, వేసుకోవడం వల్ల రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు.రైతులు స్వచ్ఛందంగా వచ్చి భూసార పరీక్షలకు చేయించుకోవాలని ఆమె సూచించారు.వీటిని ప్రతి రైతు సేవా కేంద్రానికి 60 నుంచి 70 మట్టి నమూనాల వరకు కూడా లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు.కావున రైతు సోదరులందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మట్టి పరీక్షలు జరిపించుకొని ,తద్వారా వారి యొక్క పొలంలో ఉన్న పోషకాల పరిమాణాన్ని తెలుసుకొని దానికనుగుణంగా ఎరువులను వాడడం ద్వారా ఖర్చును తగ్గించుకునే దానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.

ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి మండల పరిషత్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్థానిక మండల విద్యాధికారి(2) తోట శ్రీనివాసులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాఠశాల ప్రహరీ గోడ లేనందున పాఠశాల ప్రహరీ గోడ ఎన్ని మీటర్లు కావాలో కొలిచి తెలియ చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనమును పరిశీలిస్తూ విద్యార్థులకు ఈరోజు చికెన్‌తో తిథి భోజనం అందించిన ప్రధానోపాధ్యాయురాలు వి జ్యోతి గారిని అభినందించారు. తదుపరి పాఠశాల కోలోకేటెడ్ అంగన్వాడి కేంద్రమును పరిశీలించి 5సంవత్సరములు నిండిన విద్యార్థులందరినీ గంగిరెడ్డిపల్లి పాఠశాలలోనే చేరే విధంగా తల్లిదండ్రులకు విద్యార్థులకు ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. పాఠశాల రికార్డులన్నీ పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వి జ్యోతి సిఆర్‌ఎంటి ఇనాయతుల్లా పాల్గొన్నారు.

హైస్కూల్ ఆమోదం కోసం గ్రామస్థులు ధర్నా

విశాలాంధ్ర - అనంతసాగరం : పడమటి ఖమ్మంపాడు గ్రామంలోని ఎంపియుపి స్కూలును ఉన్నత పాఠశాల ఆమోదించాలని గ్రామస్తులు మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎంపీయూపీ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు వంద మంది విద్యార్థులు, ఆరో తరగతి నుంచి 8వ తరగతి వరకు 55 మంది విద్యార్థులు ఉన్నారని మొత్తం ఈ పాఠశాలలో 155 మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. విద్యార్థులకు తరగతి గదులు, ఆటస్థలం, నాణ్యత మైన కంప్యూటర్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, పాఠశాల ప్రాంగణంలో సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు తమ పిల్లలకు ఉత్తమ విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. విద్య కోసం పురుగు గ్రామాలకు వెళ్లాల్సి ఉండదని మా గ్రామ ఎంపీ యుపి పాఠశాలను హైస్కూల్ గా ఆమోదించాలని కోరారు. ఆర్జెడి లింగేశ్వర్ రెడ్డి, ఆత్మకూరు డిప్యూటీ డిఇఓ జానకిరామ్, ఎంఈఓ కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి ధర్నా రూపంలో గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

పెంచలకోన క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించండి :ఆర్డీఓ నాగజ్యోతి అనూషా

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆర్డిఓ నాగజ్యోతి అనూషా సూచించారు. కాకతీయ కమ్మ సత్రంలో మే నెల 8వ తేది నుండి 14వ తేది వరకు పెంచలకోన క్షేత్రంలో జరుగు బ్రహ్మోత్సవాలకు అధికారులతో సమన్వయ సమీక్ష సమా వేశం ఆలయ ఉపకమీషనర్, కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి అద్వార్యాన ఆర్డిఓ నాగ జ్యోతి అనూషా అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం మంగళవారం నిర్వహించారు. అధికారులు వారి వారి శాఖల గురించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నిరంతరం మా సిబ్బందితో అప్రమత్తంగా వుంటామన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన ఆధికారులు పోలీస్,ఆర్డబ్లూఎస్, రెవెన్యూ,మండల ప్రజా పరిషత్, ఆర్టీసి, విద్యుత్ ,ఆర్ అండ్ బి, ఫారెస్ట్, ఫైర్,అన్నిశాఖల ఆధికారులు కోఆర్డినేషన్‌తో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చెయాలని ఆర్డీఓ నాగ జ్యోతి అనూషా తెలిపారు. ద్వితీయ సమీక్షా సమావేశం ఆర్డీఓ కార్యాలయంలో దేవదాయశాఖ మంత్రి,ఎంఎల్ఏలతో అధికారులతో జరుగుతుందని తెలియజెసారు.ఈ సమావేశం లో ఏసి జనార్ధన రెడ్డి, ప్రధాన ఆర్చకులు సీతారామయ్యస్వామి,సిఐ సత్యనారాయణ,పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త తీయండి మహాప్రభో ..పట్టించుకోని పంచాయతీ అధికారులు

విశాలాంధ్ర-కలువాయి :మండల కేంద్రమైన కలువాయిలో జడ్పీ హైస్కూల్, శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి గుడి,వెనకాల చెత్త పేరుకుపోయింది పాదచారులు , వాహనదారులు, దుర్వాసనతో, తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు, తేలిక పాటి వర్షాలు పడుతున్నప్పుడల్లా వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు, అంతేకాక నిత్యం స్కూల్‌కి వెళ్లే విద్యార్థులు ఎక్కడ పడతారో అని భయం భయంతో అడుగులు వేస్తూ స్కూల్ కి వెళ్తున్నారు, గతంలో సిమెంట్ రోడ్డు ఉన్న, రోడ్డుపై మట్టి తోలడంతో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి, ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి, చెత్తను తొలగించాలని, గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు,

బోగోలులో సంపూర్ణ సారారహిత గ్రామాల ప్రకటన

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని కప్పరాళ్ళతిప్ప బోగోలు,చెంచు లక్ష్మీపురం, సోమేశ్వరపురం గ్రామాలను సంపూర్ణ సారారహితగ్రామాలుగా ప్రకటించడం సంతోషంగా ఉందని,ఈఏడాదిజనవరి19నుండిఏప్రిల్ 20వరకు మూడునెలలపాటు తమ సిబ్బంది స్థానిక అధికారుల సహాయ సహకారాలతో నాటుసారా తయారీ,అమ్మకం,రవాణానాటు సారాసేవించడంవలనకలిగే అనారోగ్య సమస్యలు,ఆర్థిక ఇబ్బందులపైఆయాగ్రామాలలోని ప్రజలనుచైతన్యపరచి, సారా రహితగ్రామాలుగాతీర్చిదిద్దడం పట్లవిశేషకృషిచేశారని ఎక్సైజ్ శాఖడిప్యూటీకమిషనర్ టి. శ్రీనివాసరావు,ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, జిల్లాప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయుడు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంఆంధ్రప్రదేశ్ ను సంపూర్ణ సారారహితరాష్ట్రంగా తీర్చిదిద్దేందుకుఏర్పాటుచేసిన నవోదయం2.0 కార్యక్రమంలో భాగంగా మండలకమిటీసభ్యులతో మంగళవారంమండలపరిషత్ అభివృద్ధికార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారుమాట్లాడారు.పై కార్యక్రమంలో మండలకమిటిచేర్మేన్,యం.ఆర్.ఒ సురేష్ బాబు,కన్వీనర్ కావలిఎక్సైజ్ సి.ఐ శ్రీనివాసులు,యంపిడిఒ సుబ్రమణ్యం, అటవీశాఖ అధికారి సుమన్,వెలుగు ఏపిఎం నవీన్, మహిళాశిశుసంక్షేమశాఖ అధికారి కోటేశ్వరి,ఎక్సైజ్ఎస్ఐ.దేవిక,ఎస్ కే భాషావల్లి, ఇతరకమిటీసభ్యులు తదితరులుపాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం తగదు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని శంకరన్‌హాలులో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదల్కెన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులు ఇవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ, మౌలిక వసతుల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రింటింగ్, రెడిమేడ్ క్లస్టర్ డెవలప్ ప్రోగ్రాంపై దృష్టిసారించాలన్నారు.ప్రభుత్వం క్లస్టర్ డెవలప్‌మెంటుకు కోట్లాది రూపాయలు కేటాయించిందని, క్లస్టర్లు మంజూరైన నిర్వాహకులు కూడా ప్రత్యేక శ్రద్ధతో ముందుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పలు పరిశ్రమలకు సబ్సిడీ ప్రోత్సాహాలను వెంటనే మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని జిఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ మహబూబ్ బాషా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకటరమణ, డ్వామా పీడీ గంగాభవాని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి, ఒమ్మిన్ సతీష్ కుమార్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల్లో ఉత్సాహం నింపిన సబ్ కలెక్టర్ శ్రీపూజిత

విశాలాంధ్ర-కందుకూరు : పట్టణంలోని కోవూరు రోడ్డు లో ఉన్న దివ్యాంగుల పాఠశాలలలో మంగళవారం సబ్ కలెక్టర్ శ్రీ పూజిత తన కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించి దివ్యాంగులలో కొత్త ఉత్తేజాన్ని నింపారు. సబ్ కలెక్టర్ రాకతో దివ్యాంగులు ఆనందోత్సవంలో మునిగిపోయారు. దివ్యాంగులతో సబ్ కలెక్టర్ ప్రేమానురాగాలతో ఆప్యా యంగా పలకరించి వారిని దగ్గరికి తీయడం అందరిని ఆశ్చర్యపరిచింది. ఒక ఉన్నత అధికారిని అన్న దర్పం లేకుండా అందరితో తమ సొంత ఇంటి వారితో ఉన్నట్టే నడుచు కోవటం చూసిన ప్రతి ఒక్కరూ ప్రశంసలు కురిపిం చారు. దివ్యాంగుల కోసం తనతో పాటు తీసుకొచ్చిన పెన్సిల్లు, పుస్తకాలు, పెన్నులు తో పాటు వారికి అవసరమైన ఆట వస్తువులను దివ్యాంగులకు సబ్ కలెక్టర్ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానసికంగా ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులను గౌరవించి వారికి ప్రేమను పంచాలని ఆమె కోరారు. వారితో సెల్ఫీలు దిగి వారిని మరింత ఉత్సాహపరిచింది. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి, దివ్యాంగులకు అందించే వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం :యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. సం.	ఎల్‌పిఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎక్కౌంట్ నెం. MHFLCONNLR000005002147 1. బోగిరెడ్డి శ్రీనివాసులు అలియాస్ బోగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, 2. బోగిరెడ్డి నాగమణి	16 జనవరి-2025	07-జనవరి-2025 నాటికి రూ.13,14,433.00/-	21-ఏప్రిల్-2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524308, బుచ్చిరెడ్డిపాలెం ఎస్‌ఆర్‌ఓ పరిధి, సంగం గ్రామం, జిపి & మండలం, అసెస్మెంట్ నం.2420, ఈస్ట్ స్ట్రీట్, వార్డ్ నం.4, సర్వే నం.190-2 నందు 952 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశం కలిగియున్న ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనంతో పాటు 40 అంకణములు లేదా 320 చదరపు గజాల విస్తీర్ణపు భూమి కలిగియున్న ఆస్తి మొత్తంగా. హద్దులు: ఉత్తరం: భీమిరెడ్డి పద్మావతి భూమి, దక్షిణం: రాజా వీధి, తూర్పు: కామిరెడ్డి పద్మావతి భూమి, పడమర: భీమిరెడ్డి కృష్ణారెడ్డి ఇల్లు.			

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 23 ఏప్రిల్, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

బొజ్జనపల్లి పాఠశాలలో విద్యార్థుల ఒలిస్టిక్ కార్డులను అందజేత-హజరత్తయ్య

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని బోజ్జన పల్లి గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో ఈ విద్య సంవత్సరం2024-2025సంబంధించి విద్యార్థుల యొక్క ఒలిస్టిక్ కార్డులను విద్యార్థులకు మరియు తల్లి దండ్రులకు అందజేసి విద్యార్థులు వారీగా సామర్థ్యాలను విద్యార్థుల కు గ్రేడులను తరగతుల వారీగా గ్రేడ్లను పాఠశాల గ్రేడ్ ఏం గా ఉన్నదని పాఠశాలప్రధానోపాధ్యాయులు హజరత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజెస్తూ 5 ం వయస్సు వున్న విద్యార్థు లను గుర్తించి పాఠశాలలో చేర్పించడంజరిగిందని,5 క్లాస్ విద్యార్థుల ను 6తరగతిలో హైస్కూల్లో చెరువుటకు ప్రేరణ కల్పించడం జరి గిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నాగేంద్ర, విద్యా కమిటీ వైస్ చైర్మన్ ఇండ్ల లక్ష్మమ్మ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,కే హాజరత్తయ్య, సహాయ పాధ్యాయులు ఎం.వర ప్రసాద్ గుప్తా,విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేయడం జరిగిందని తెలియజేసారు.

విద్యార్థులకు మొమెంటోలు బహూకరణ

విశాలాంధ్ర-కలువాయి:కలువాయి మండలంలో కుల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండల ప్రథమ స్థానం, ద్వితీయ స్థానాలు సాధించినందుకు గాను మంగళవారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల, కుల్లూరులో ప్రిన్సిపల్ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో సక్సెస్ మీట్ నిర్వహించారు.ప్రథమ, ద్వితీయ సంవత్సరం కళాశాల స్థాయిలో కళాశాల స్థాయిలో టాపర్లుగా నిలిచినటువంటి ఎం హారిక 977/1000 (ఎం.పి.సి.), ఎం. మేఘన 975/1000(ఎం .పి.సి.), ఎంపీసీ బైపిసి సిఇసి గ్రూపులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మొమెంటోలు బహుకరించి వారిని సన్మానించారు..జీవితంలో ఉన్నత స్థానానికి అధిరోహించి మంచి భవిష్యత్తుని, క్రమశిక్షణతో కూడినటువంటి జీవితాన్ని అలవర్చుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా బడుగు బలహీనవర్గాల విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులని చేర్పించి కళాశాల బలోపేతానికి కృషి చేయవలసిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కృష్ణ, కిషోర్, దొరబాబు, సురేష్, శ్రీనివాసులు ,రామాంజనేయులు, కల్పన, సుప్రజ, సౌజన్య, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పెండ్లి కుమారుడుని ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని కలవళ్ల గ్రామంలో మన్నం అయ్యప్ప నాయుడు కుమారుడు రాజేంద్రనాయుడు వివాహము సందర్భంగా కళవల్ల గ్రామంలోని ఇంటి వద్ద జరిగిన నలుగు కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై పెండ్లి కుమారుడిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మోదేపల్లి నారాయణ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

ఫలితం ఏదైనా.. ఓ పాఠమే జీవితాన- నేడు టెన్త్ ఫలితాలు

విశాలాంధ్ర -కొండాపురం : పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలకు 33,434 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షల ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. పరీక్షలలో అందరూ ఉత్తీర్ణత కాకపోవచ్చు. కొన్నిసార్లు ఓటమి తప్పదు. అయితే చదువు అంటే మార్కులు, ర్యాంకులే కాదు. ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గుర్తించాలని సీనియర్ గణిత ఉపాధ్యాయులు ఈ విధంగా తెలియజేస్తున్నారు. తల్లిదండ్రులు గమనించాల్సినవి.. ఏడాది మొత్తం పిల్లలు ఎలా చదువుతున్నారు పరిశీలించకుండా ఫలితాలు వెల్లడి రోజున వేలెత్తి చూపడం సరికాదు. తమ పిల్లలను ఇతరులతో పోల్చుకోకూడదు. ఉత్తీర్ణత సాధించకపోయినా మళ్లీ ఉత్తీర్ణత సాధించవచ్చని వారిని ప్రోత్సహించాలి. విద్యార్థులు గుర్తించుకోవాల్సినవి.. ఆవేశంతో అనాలోచిత నిర్ణయాలు తీసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. పరీక్ష తప్పినంత మాత్రాన జీవితం ముగిసినట్లు కాదు. ఈ ఓటమిని ఒక గెలుపు పాఠంగా గుర్తెరిగి లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలి.

ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన: వసంతకుమారి

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల ఎంఈఓ గా బాధ్యతలను మంగళవారం వసంతకుమారి చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మండలంలో పాఠశాలలు విద్యా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు రాబోయే విద్యా సంవత్సరం పై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు వెళ్తానని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది సహకరించాలని కోరారు. ముఖ్యంగా మండలంలో విద్య వృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.

ధరిత్రీదినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన జనసేన

విశాలాంధ్ర-కావలి : జనసేన పార్టీ తరుపున కావలి నియోజకవర్గంలో ధరిత్రిదినోత్సవం(ఎర్త్ డే) సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమములో భాగంగా జువ్వలదిన్నె పెదపట్టపు పాలెం, అనగారిపాలెం, సీర్ పాలెం పంచాయితీ ప్రాంగణం, పాఠశాల ప్రాంగణములో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జనసేన పార్టీ మత్స్యకార కమిటీ చేపట్టారు. ముఖ్య అతిధిగా జనసేన పార్టీ కావలి నియోజక వర్గ ఇంచార్గ్" శ్రీ అళహరి సుధాకర్ గారు" పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని డీర్.తేజ సౌజన్యముతో మరియు మత్స్యకార రాష్ట్ర కార్యదర్శి శ్రీను, మత్యకార అధ్యక్షులు డీఆర్.రవి పర్యవేక్షణలో మరియు మత్స్యకార కమిటీ సభ్యుల సహకారంతో జరిగింది అని, ఈ కార్యక్రమములో పాల్గొన్న జువ్వలదిన్నె సచివాలయ సెక్రటరీ సురేంద్ర మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనందుకు వారికి అభినందనలు తెలుపుతూ1969 లోనే ఐక్యరాజ్య సమితి పర్యావరణ పరిరక్షణ కోసం మొదలుపెడితే, ప్రపంచం అంతటా ఏప్రిల్ 22 , 1970 నుండి ఎర్త్ డే(ధరిత్రిదినోత్సవం) వార్షిక కార్యక్రమంగా అప్పటి అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రకటించి అమలు చేస్తున్నారు అని తెలిపారు. మనకు తల్లి ధరిత్రిపై అనువైనచోట మొక్కలు నాటి, చుట్టూ ఉన్న పరిసరాలను కాలుష్యము నుండి కాపాడి, పుడమి తల్లి మనల్ని, మన భావితరాలను కాపాడే శక్తిని సంతరించుకునేలా చేద్దాం అని కోరారు. ఇది మన భద్రత అని తెలిపారు. కాలుష్యము చేసే వారు ధరణి హంతకులు, ఆ హంతకులకు కొమ్ముకాస్తున్న అధికారులకు కూడా కారాగార శిక్షలు విధించాలి అని ఘాటుగా స్పందించారు. మన కావలి సముద్రతీరం వెంబడి కూడా మడ అడవులను నరికేసి ఆక్వా కల్చర్ కోసం గుంటలు తవ్వి సాగుచేస్తున్నారు. ఇది సముద్రము కోతకు, మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తుంది అని ఈ విషయము మా అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకువెళ్తానని తెలిపారు. అధికారులు దీనిపైన తక్షణము చర్యలు తీసుకోవాలని కోరారు. జనసేన పార్టీ సిద్ధాంతాలలో భాగమైన " పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం" వైపు అడుగులు వేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జనసేన పార్టీ మత్స్యకార నాయకులు, పంచాయతీ అధ్యక్షులు, వీర మహిళలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గం ఏఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డిని మంగళవారం అక్కంపేట టిడిపి నేతలు కలిసి ఘనంగా సన్మానం చేశారు.సర్వేపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆశీస్సులతో ఎఎంసీ చైర్మెన్‌గా మనుబోలు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణ రెడ్డి ఎఎంసీ చైర్మెన్ గా ప్రమాణస్వీకారం చేశారు. ఈ శుభ సందర్భంగా వారికి కలిసి అభినందనలు తెలిపిన షేక్ అమీర్ బాషా, ముస్లిం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఏలూరు కోదండరామిరెడ్డి ,బండేపల్లి నీటి సంఘం చైర్మెన్,ఇనమడుగు వేణుగోపాల్ రెడ్డి, తెలుగు దేశం పార్టీ యువనాయకుడు, తదితరులు ఉన్నారు.

ఎడతెగని మనీ స్కీముల రగడ..అదనుగా మార్చుకుంటున్న ఆ ఎస్ ఐ?

విశాలాంధ్ర-కావలి :కావలిలో మనీ స్కీములు గొడవ సద్దుమనగడం లేదు. కోట్లాది రూపాయలు వసూలు చేసి తిరిగి చెల్లించకుండా కొందరు ఇబ్బంది పెడుతుంటే... పోలీసులకు ఫిర్యాదు చేస్తే చాలు ఇదే అదనుగా వ్యవహరిస్తున్నారు. నిందితుల నుంచి అందినకాడికి గుంజుకుంటున్నారు. ఆపై బాధితులను నిందితులను కలగలిపి మందలిస్తూ తమ పబామ్ గడుపుకుంటున్నారు. ఈ క్రమంలో కావలి పట్టణంలోని పాతూరు కృష్ణుడు బొమ్మ వద్ద ఇటీవల కలకలం రేపుతున్న అల్లూరి ప్రసాద్ అనే మనీ స్కీం నిర్వాహకుడు వ్యవహారం కావలి 1వ పోలీస్ స్టేషన్ చేరుకుంది.

సమస్యలను ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లిన ఏపిటిఎఫ్ సభ్యులు

విశాలాంధ్ర-వరికుంటపాడు : వరికుంటపాడు మండల ఎంఈఓ పి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి మండల ఉపాధ్యాయుల సమస్యలను వివరించిన ఏపీటీఎఫ్ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంఈఓ సానుకూలంగా స్పందించినట్లు వారన్నారు. ఈ కార్యక్రమంలో డి మాల్యాద్రి, ఎం జిలాని భాష, డి బాలకృష్ణ, ఎం నరసరాజు, ఏ మాల్యాద్రి, కే నాగేశ్వరరావు, కే మురళీకృష్ణ, ఎన్ శ్యామ్ సుందర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాలలో చివరి రోజు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో ఈ నెల 8 నుండి 22 వ తేది వరకు సిడి పిఓ పర్యవేక్షణలో జరుగుతున్న పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాలలో చివరిరో జైన మంగళవారం గోనుపల్లి సెక్టార్ పరిధిలోని ఏపూరు అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మీ అద్వార్యాన జరిగిన కార్యక్రమంలో గర్భవతులకు,బాలింతలకు ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి వ్యాయామం అవసరమన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు, గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారని.అలాగే పకృ తి వ్యవసాయం తో పండించిన ఆకు కూరలు,కాయగూరలను తీసు కోవడం వల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే శరీరానికి శ్రమ కూడా అవసరమని శ్రమ చేయకుండా ఉన్నటువంటి వారు కనీసం వ్యాయామం చేయాల్సి ఉంటుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు తల్లులు, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-కావలి :డాక్టర్ ప్రభాకర్ నాయుడు ప్రజావైద్య శాల కావలిలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు సహకారంతో వివిధ స్వచ్చేంద సంస్టలగౌరవ అధ్యక్షులు షేక్. బాష ఆధ్వర్యంలో నెల్లూరు అపోలో హాస్పిటల్స్ వారి సౌజన్యము తోలి....డాక్టర్ సి. హరిత, సీనియర్ అంకాల జిస్ట్,హెమటాల జిస్ట్, జి వి ప్రసాద్ రెడ్డి,ప్రముఖ క్యాన్సర్ శస్త్ర చికిత్సవైద్య నిపుణులు నేత్రుత్వంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈకార్యక్రమంలో వైద్యులు ప్రశంగిస్తు, దగ్గు, చెస్ట్ పెయిన్, ఊపిరాడక పోవడం బ్లోటింగ్, బ్లీడింగ్, గడ్డలు, కడుపు నొప్పి, వెన్నునొప్పి సడన్గ బరువు తగ్గడం మల విసర్జనలో మార్పులు,) పుట్టుమచ్చలో మార్పులు రక్తంలో మార్పులు... క్యాన్స్ ర్ వలన ఈవిధముగా ఎన్నో మార్పులు వస్తాయి. ముఖ్యంగ జీవన శైలిలో మార్పులు, స్థూలాకాయం, పొగ త్రాగుట, మద్యం సేవించడం, వలన కూడ, గొంతు క్యాన్సర్ వచ్చే ప్రమాదముంది. ఎటువంటి అనుమానం కలిగిన వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలి. క్యాన్సర్ వ్యాధి వలన భయపడవలసిన పని లేదని అన్నివిధముల వైద్యం అందుబాటులో ఉన్నదని సూచనలు సలహాలు ఇవ్వడమైనది. పై కార్యక్రమంలో.. స్వచ్చేంద సంస్థలగౌరవ అధ్యక్షులు షేక్. బాష, ఎంవీ. ప్రసాద్ రావు, ఎం. అజిత్ బాబు, మొఘల్ సలీం బేగ్, ఆర్. దిలీప్ కుమార్, బి. శారద,దామ మధుసూదన్ రావ్,ఎస్ డి ఘని బాష,వరప్రసాద్, ఎస్ కె జమీర్,ఎస్ కె రఫీ అహమ్మద్, సి ప్రభయ్య, ఆర్. బాబ్జి, పిర్ లు మాధవ రావ్, ఆనంద్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల ఎంపీ వేమిరెడ్డి సంతాపం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: క్యాథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సంతాపం తెలియజేశారు. పోప్ ఫ్రాన్సిస్ అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించు కున్నారు. సామాజిక న్యాయం, ప్రపంచ శాంతికి ఆయన అవిశ్రాంతంగా పోరాటం చేశారని కొనియాడారు. లక్షలాది మందికి స్ఫూర్తిని ఇచ్చిన ఆధ్యాత్మిక గురువు పోప్ ఫ్రాన్సిస్ మరణం తనకు బాధ బాధ కలిగించిందని అన్నారు. కేవలం మతపరమైన నాయకుడిగా మాత్రమే కాకుండా, ఆయన నిజమైన మానవతావాది అని, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది హృదయాల్లో కరుణ, వినయం, ఆధ్యాత్మిక ధైర్యానికి ప్రతీకగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి దృశ్య ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు గ్రామాలనుంచి వచ్చే ప్రజలకు ఈ మధ్యగ కేంద్రం ఉపయోగ పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుసేని షావుకార్ రియాజ్ ఉప్పుటూరి హరి కార్యదర్శి కరీముల్లా కడాల్సి ఎస్దాన్ షేక్ ఎస్దాన్ షేక్ దస్తగిరి అహ్మద్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గోనుపల్లి పాఠశాలలో పని సర్దుబాటు ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోను గోనుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 - 25 విద్యా సంవత్సరంలో పని సర్దుబాటు పై ఇప్పటివరకు ఈ పాఠశాలలో పని చేసి మంగళవారం రిలీవ్ అయినటువంటి వి.సుధాకర్, కె.కవిత, పి.అనిల్ కుమార్, షేక్. ఎం. గౌస్ మొహిద్దిన్ ఉపాధ్యాయులను, ఇదే పాఠశాలలో ఇటీవల ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించిన ప్రధానోపాధ్యాయులు కె. పరంధామయ్యలను ఘనంగా ఆత్మీయగా సత్కరించి వీడ్కోలు పలికారు. వారి వీడ్కోలు సందర్భంలో మాట్లా డుతూ ఈ పాఠశాలలో తొమ్మిది నెలలు పనిచేసినప్పటికీ 7,8 సంవత్సరాల పని చేసిన ఆత్మీయత కనిపించిందని అవకాశముంటే మరలా ఈ పాఠశాలకే వస్తామని తెలియజేశారు. వారి మాటల ఆత్మీ యతతో కన్నీటి పర్యంతరమయ్యా రు. ప్రధానోపాధ్యాయులు పరంధా మయ్య మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో ఉపాధ్యాయులందరూ విద్యార్థుల పట్ల బోధించిన తీరు అనిర్వచనీయమని అందరూ కష్ట పడి పని చేశారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కండే లక్ష్మి పాల్గొని ఈ సంవత్సరం పాఠశాలకు వచ్చి పిల్లలకు మంచి జ్ఞానాన్ని అం దించడం చాలా సంతోషకరమని అంటూ అందరినీ శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియ జేశారు.

సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు: మండల పరిధిలోని మాచవరం గ్రామ సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో పనిచేసే సిబ్బంది హాజరును ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజా సమస్యల పై తక్షణమే స్పందించాలని, ప్రజా సంక్షేమమే పరమావధిగా, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా ఉద్యోగులు పని చేయాలని, సమయపాలన విధిగా పాటించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం సచివాలయ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్న జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

ఇండియాలో ఇప్పుడేం చేయాలి పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-కందుకూరు: రచయిత సిద్ధాంతకర్త బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ కందుకూరు వాసి సాధు మాల్యాద్రి రచించిన ఇండియాలో ఇప్పుడు ఏం చేయాలి? పుస్తకాన్ని ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు కందుకూరులోనే స్వర్ణ ప్యాలెస్ మీటింగ్ హాలులో ఆవిష్కరించబడుతుందని రచయిత సాధు మాల్యాద్రి తెలిపారు. ఈ పుస్తకాన్ని నాగార్జున యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ అబ్దుల్ నూర్ భాష్ ఆవిష్కరిస్తారని కవి రచయిత విమర్శకులు జి లక్ష్మి నరసయ్య పుస్తక పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో పాలేటి కోటేశ్వరరావు బి వెంకటేశ్వర్లు కల్లగుంట మోహనరావు చార్వాక మున్నంగి రమేషు రాము సహజానందం తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి - ఏఐటియుసి, సిఐటియు

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఏఐటియుసి సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని మున్సిపాలిటీ పెరిగిన జనాభా ప్రాతిపదికన పారిశుద్ధ కార్మికుల సంఖ్య పెంచాలని పారిశుద్ధ్య కార్మికులకు రావాల్సిన కనీస వసతులను సకాలంలో అందించాలని వారు కోరారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు తక్కువగా ఉన్నందున అన్ని పనులకు వారిని వినియోగిస్తున్నారని దాంతో పారిశుద్ధ్య సమస్య పరిష్కారం కావడం లేదని వారు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులపై పని భారం ఎక్కువ వేయటం వల్ల పారిశుద్ధ్య కార్మికులు సైతం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచి మున్సిపాలిటీలో పేరుకుపోతున్న పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కే అనుషకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద మోహన్, సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్, ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మ, నాయకులు పులి నాగేశ్వరరావు, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు సహకరిస్తాం : బొబ్బేపల్లి

విశాలాంధ్ర-ముత్తుకూరు : పొదలకూరు టౌన్ శ్రామిక నగర్ లో నివాసం ఉంటున్న గిరిజనులకు మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు తమ వంతు సహకరిస్తామని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. మంగళవారం పొదలకూరు మండల కేంద్రంలోని శ్రామిక నగర్ లో నివాసం గిరిజనులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామిక నగర్ లో నివాసం ఉంటున్న గిరిజనుల గురించి గత ఐదేళ్లు ఎవరు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవ అన్నారు. వారికి ఇంటిని వేసిన స్థలాలు ఉన్న వాటికి పట్టాలు కూడా లేవని ఎవరు కూడా స్పందించలేదని వాపోయారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, పేదల సమస్యలను తీర్చే ప్రభుత్వం కాబట్టి అట్టడుగున ఉన్న గిరిజనుల యొక్క సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని చెప్పి హామీ ఇవ్వడంతో పాటు ఎవరికైతే ఇళ్ల పట్టాలు లేక ఇబ్బంది పడుతున్నారో వారికి స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పట్టాలు ,ఇల్లు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంతో పాటు పెన్షన్ రానివారికి పెన్షన్, ఆధార్, రేషన్ కార్డులు ఇప్పిస్తామని ఇవ్వడం హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మహేష్, సందూరి శ్రీహరి, చల్లా చెంచయ్య, మణి ,పొదలకూరు మండల నాయకులు బండి మనోజ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా వ్యాప్తంగా పోషణ్ పక్వాడ కార్యక్రమాలు విజయవంతం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమం విజయవంతమైంది. కార్యక్రమాల్లో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్, వారి సంయుక్త ఆధ్వర్యంలో జెండా వీధిలోని పిఎన్ఎమ్ హై స్కూల్ నందు పోషణ్ పక్వాడ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ కే. లక్ష్మీదేవి మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు ప్రత్యేక భూమికను పోషిస్తున్నాయని, అందులో భాగంగానే గర్భిణీ స్త్రీలు బాలింతలు శిశువులకు సంప్రదాయ సాంకేతికతను జోడించి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. క్షేత్ర ప్రచార సహాయకులు పి హరికృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం పోషణ్, పోషణ్ అభియాన్, పీఎంజీకేఏవై వంటి పథకాల ద్వారా ప్రజలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని సాధించాలనే సంకల్పంతో వికసిత్ భారత్ సంకల్పం వైపు అడుగులు వేస్తుందని తెలియజేశారు. పోషణ పక్వాడాలో భాగంగా పౌష్టికాహారం పైన భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందిన కళాకారులతో కళాజాత ప్రదర్శనలు, పౌష్టికాహార ప్రదర్శన, గర్భిణులకు సీమంతాలు మరియు పౌష్టికాహార కిట్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, హెల్త్ వర్కర్స్ మహిళలు పాల్గొన్నారు.

తల్లీ బిడ్డ సంరక్షణే ధ్యేయంగా అంగన్వాడీ కేంద్రాలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : తల్లీ, బిడ్డ సంరక్షణే ధ్యేయంగా అంగన్వాడీ కేంద్రాలు పని చేస్తాయని సూపర్వైజర్ సునీత అన్నారు. పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం వలేటివారిపాలెం మండలం శాఖవరం గ్రామంలో మంగళవారం పౌష్టికాహార ముగింపు కార్యక్రమం సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు సూపెర్వైజర్ సునీత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పోషణ విలువలు కలిగిన ఆహారం తీసుకోవటంతో కలుగు లాబాలనుగర్భవతులకి, భాలింతలకి, చిన్నారుల తల్లులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ కార్యకర్తలు మమత, రంగమ్మ, పద్మ, పాఠశాల హెచ్ ఎం. శ్రీనివాసులు గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

విశాలాంధ్ర-గుడ్లూరు : మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన గుడ్లూరు మండలం లో చిన లాటరపి నాయుడు పాలెం రైతు సేవా కేంద్రం పరిదిలోని రైతు సోదరులు అందరికి ప్రత్యామ్నాయ పంటలు, మట్టినమూనా పరీక్షల మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎరువులు ఎక్కువగా వాడటం వలన భూమి ఆరోగ్య స్వభావం దెబ్బతింటుంది. భూమి ఆరోగ్య స్తితి తెలుసుకోవలేనన్న మట్టి నమూనా పరీక్షల తప్పనిసరి కావున అందరు మట్టి పరీక్షలు చేయించుకోని వాడవలసిన మోతాదు వరకు మాత్రమే వాడి అనవసరపు ఖర్చు తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో నాయకులు, రైతులు, గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు పి. గీత, జగదీష్ పాల్గొన్నారు.

లెనిన్ 155 వ జయంతి, సీపీఐ(ఎంఎల్)ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-రాపూరు: మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 155 వ జయంతి వెడుకలు సిపిఐ (ఎంఎల్)పార్టీ 56 వ ఆవిర్భా వ దినోత్సవ వేడుకలను సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి పి పోలయ్య అద్యక్షతన ఘనంగా నిర్వ హించారు. మంగళవారం నాడు స్థానిక సైదాపురం లోని సీపీఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లాపార్టీ కార్యాలయం నందు లెనిన్ 155వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ముందుగా లెనిన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్షులు కె. రమేష్ , ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు బి. మమత, ఎ.నాగమణి, ఎం. వెంకరమణమ్మ, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు నాయకులు , పి. కోటయ్య, పి.శ్రీను, ఎ. హరిబా బు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.